నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
RNI - TELTEL/2023/87644


### నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

కలుపు మొక్క పెరుగు కదుతొందరగ చూడ
నెదుగు తులసిమొక్క యొదిగియొదిగి
కుజనుడెదిగినట్లు సుజనుండునెదుగునా
విజయలక్ష్మి వాక్కు వినుర నరుడ

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు, కవి


### విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 140 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 17-8-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00




## నేడు భారత్‌కు రానున్న శుభాన్షు శుక్లా

- రేపు ప్రధాని మోడీతో భేటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా స్వదేశానికి బయల్దేరారు. నేడు భారత్‌లో ల్యాండ్ కానున్నారు. సోమవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని శుభాన్షు కలిసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. కాగా, ఆక్సియం-4 మిషన్ ద్వారా శుభాన్షు ఇటీవలే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి వచ్చిన విషయం

-మిగతా 2 లో





# హై అలెర్ట్

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం కండి

- వాగులు వంకలు పొంగే ప్రమాదం ఉంది
- కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారం సేకరించాలి
- సహాయ బృందాలతో సమన్వయం చేసుకోవాలి
- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. జగిత్యాల మినహా 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని సీఎం తెలిపారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు

-మిగతా 2 లో



## నేటినుంచి బీహార్‌లో ఓట్ అధికార్ యాత్ర

- సెప్టెంబర్ 1 వరకు బీహార్ అంతటా రాహుల్ పర్యటన
- లాపతా ఓట్ అంటూ రాహుల్ పోస్ట్
- నిమిషం నిడివితో ఎక్స్‌లో వీడియో

న్యూఢిల్లీ/పాట్నా, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

ఓట్ చోరీకి పాల్పడుతోందంటూ ఎన్నికల కమిషన్‌పై వరుస విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి ఓట్ల చౌర్యంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హాస్యం, వ్యంగ్యం మేళవించిన స్పూఫ్ వీడియోను శనివారంనాడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎన్నికల సంఘం బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు

-మిగతా 2 లో



## ఆంక్షలపై పునరాలోచిస్తున్న ట్రంప్..

- భారత్‌పై సుంకాల భారం తగ్గనుందా..!

న్యూఢిల్లీ,

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌కు ఊరట కలిగే నిర్ణయం తీసుకునే ఆలోచనలో ఉన్నారు. అలస్కాలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో సమావేశం తర్వాత ట్రంప్ మాట్లాడుతూ ఆదేశపు వ్యాపార భాగస్వాములపై మరోమారు ఆంక్షలు విధించడానికి తొందర పడడం లేదని వెల్లడించారు. భారత్‌పై విధించిన సుంకాల భారంపై మరో రెండు మూడు వారాల్లో పునరాలోచిస్తానని ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో ట్రంప్ తెలిపారు.'రష్యాతో చమురు కొంటున్న దేశాలపై విధించిన సుంకాలపై, ఆంక్షలపై పునరాలోచిస్తాను. వచ్చే రెండు మూడు వారాల్లో ఈ విషయంపై

-మిగత2 లో

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- సమీక్షా సమావేశంలో మంత్రులు పొన్నం, తుమ్మల




హైదరాబాద్,

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని, అందుకు తగిన విధంగా పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అభ్యర్థి ముఖ్యం కాదని, అది పార్టీ చూసుకుంటుందని అన్నారు. మనమంతా ఐక్యంగా పోరాడి

-మిగతా 2 లో

## రజనీకాంత్ స్టైలే వేరు

- నేటి తరంలోనూ రజనీకి అభిమానులు
- అభినందనలు తెలిపిన పవన్ కళ్యాణ్



అమరావతి,

అగ్ర కథానాయకుడు రజనీకాంత్ సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏపీ డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు చెప్పారు. నటుడిగా స్వర్ణోత్సవ సంబరాలు చేసుకుంటున్న రజనీకాంత్ మరిన్ని విభిన్న పాత్రలతో సినీ ప్రియులను మెప్పించాలని ఆకాంక్షించారు. వెండితెరపై 'సూపర్ స్టార్ రజని' అని -టైటిల్ కనిపించగానే థియేటర్లు ఏ విధంగా మార్మోగుతాయో పలుమార్లు చెన్నైలో చూశా. తరాలు మారుతున్నా సినీ ప్రియుల్లో ఆ ఆనందోత్సాహాల వన్నె తగ్గలేదు. ఆ స్థాయి అభిమానులను దక్కించుకున్న కథానాయకుడు రజనీకాంత్.

-మిగతా 2 లో

# పోలవరంను కూలవరం అనగలరా?



- అక్కడో నీతి..ఇక్కడో నీతా
- కాళేశ్వరంను ఎందుకు రిపేర్ చేయరు
- బీజేపీ, కాంగ్రెస్‌ల తీరుపై మండిపడ్డ కేటీఆర్

హైదరాబాద్,ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా? అని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పలు ప్రశ్నలు సంధించారు. ఎన్నికల వేళ అనుమానాస్పదంగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లపై విమర్శలు చేస్తున్నారు. 24 గంటల్లో భాజపా నేతలు ఎన్డీఎస్ఏను దించి భారత రాష్ట్ర సమితిపై బురదజల్లారు. కొట్టుకుపోయిన పోలవరం కాఫర్ డ్యామ్‌పై భాజపా నేతలు మౌనంగా ఉన్నారు. పోలవరం

-మిగతా 2 లో




## రాహుల్ విమర్శలకు స్పందించనున్న ఈసీ

- ఓట్ల చోరీ ఆరోపణల వేళ.. ఆదివారం సమావేశం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించే ఛాన్స్

న్యూఢిల్లీ,

రాహుల్ విమర్శలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధం అవుతోంది. కర్ణాటక, బిహార్ సహా దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష నేతలు ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విమర్శలకు చెక్ పెట్టేందుకు ఈసీ సిద్ధమైనట్లు- తెలుస్తోంది. ఓట్ల చోరీ ఆరోపణల వేళ.. ఆదివారం సమావేశం నిర్వహించనున్నట్లు- సమాచారం. బిహార్‌లో రాహుల్ గాంధీ 'ఓటు- అధికార యాత్ర'ను ప్రారంభించనున్న రోజే ఈ సమావేశం

-మిగతా 2 లో



## వర్ష నష్టాలు జరగకుండా చూడండి

- కల్వర్టుల, కాజ్‌వేల వద్ద అప్రమత్తం
- ఆర్ అండ్ బి అధికారులకు సూచన
- అధికారులతో సమీక్షించిన మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆర్అండ్‌బీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించారు. అధిక వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, వంతెనల వివరాలపై ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. వరద ప్రవాహాలకు రాష్ట్ర వ్యాప్తంగా 454 చోట్ల ఆర్ అండ్ బీ రోడ్లు దెబ్బతిన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. 629 కిలో మీటర్లు రోడ్డు దెబ్బతిన్నట్లు- అధికారులు నివేదిక ఇచ్చినట్లు- చెప్పారు. రోడ్ల మరమ్మత్తులపై పనులు ప్రారంభించినట్లు- పేర్కొన్నారు. గత ప్రభుత్వం వేసిన నాణ్యతా రహిత రోడ్ల వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పాడ్డాయని ఆరోపించారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన రోడ్ల డ్యామేజీపై అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..భారీ వర్షాల కారణంగా 22 చోట్ల రోడ్లు తెగిపోతే వెంటనే 4 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేసినట్లు-

-మిగతా 2 లో

## కాళేశ్వరం..మేడిగడ్డను కూల్చే కుట్రలు

- కేసు నమోదయినా ఎందుకు పురోగతి లేదు
- సీబీఐ విచారణ జరిపిస్తే నిజాలు వెల్లడవుతాయి
- బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్



హైదరాబాద్,ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపయోగంగా పెట్టిందని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. కావాలనే అక్కడ రిపేర్లు చేయకుండా, నీటిని ఎత్తిపోయకుండా పడావుపెట్టారని అన్నారు. మేడిగడ్డ ఆనకట్ట వద్ద శబ్దాలు వినిపించాయని ఏఈఈ రవికాంత్ ఫిర్యాదు చేశారని, అక్టోబర్ 2023, 21న సాయంత్రం 6.30 గంటలకు మహదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైందని గుర్తు చేశారు. అసాంఘిక శక్తులు ఉన్నాయని ఏఈఈ ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు- చెప్పారు. అయినప్పటికీ.. ఈ కేసు విచారణపై ఎలాంటి

-మిగతా 2 లో

# నేటినుంచి బీహార్‌లో ఓట్ అధికార్ యాత్ర

(మొదటి తరువాయి)

వ్యతిరేకంగా, ప్రజల ఓటు- హక్కుపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆదివారం 'ఓటు- అధికార్ యాత్ర'ను చేపట్టనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత అఖిలేష్ ప్రసాద్ సింగ్ తెలిపారు. ఆయన శనివారం పాట్నాలో జరిగిన మీడయా సమావేశంలో మాట్లాడుతూ.. బీహార్‌లో ఓటు- అధికార్ యాత్రను ససారం నుంచి రాహుల్ గాంధీ ప్రారంభించనున్నారు. ఈ యాత్ర బహుశా సెప్టెంబర్ 1న ముగియనుంది. ఈ యాత్ర ముగిసేవరకు రాహుల్ రాష్ట్రంలోనే ఉండనున్నారు. ఈ యాత్ర కోసం ముందుగానే అనుమతులు తీసుకున్నాము. ఈ యాత్ర రాష్ట్రంలోని 25 జిల్లాలను కవర్ చేస్తుంది. ఆగస్టు 20, 25, 31 తేదీల్లో యాత్రకు విరామం. సెప్టెంబర్ 1 పాట్నాలో జరిగే ర్యాలీతో ఈ యాత్ర ముగుస్తుంది. ఈ యాత్రలో బీహార్ అసెంబ్లీ ప్రతిపక్షనేత తేజస్వియాదవ్ పాల్గొంటారు. ఆర్‌జెడితోపాటు- ఇండియా బ్లాక్‌లోని ఇతర పార్టీలైన వామపక్ష పార్టీల నేతలు కూడా పాల్గొనున్నారని ఆయన అన్నారు. బిహార్ ఓటర్ల జాబితాలో లోపాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి వ్యతిరేకంగా 'లాపతా ఓటు-' అనే -టైటిల్‌తో వీడియోను ఎక్స్‌లో శనివారం విడుదల చేశారు. నిమిషం నిడివి ఉన్న ఆ వీడియోలో.. పోలీసు స్టేషన్‌లో ఓ వ్యక్తి తన ఓటు- చోరీ చేశారని, ఇంకా లక్షల ఓట్లు- చోరీ అయ్యాయని అధికారులకు ఫిర్యాదు చేస్తారు. పోలీసు సిబ్బంది చెక్ చేసి అందులో తమ ఓట్లు- కూడా గల్లంతుకావడంతో నిర్ఘాంతపోతారు. అలా ఆ వీడియా ముగుస్తుంది. దీనిని రాహుల్ తన అధికారిక ఎక్స్‌లో పోస్టు చేస్తూ.. ఓటర్లందరూ చైతన్యంతో ఓ ఉద్యమంలా ముందుకు సాగాలి. మీ ఓటు- చోరీ అయితే మీ ప్రాథమిక హక్కు చోరీ అయినట్లే అని పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా మనమందరం ఉద్యమంగా పోరాడి మన హక్కులను కాపాడుకుందామన్నారు. ఓట్ల చోరీ అనేది 'డూ ఆర్ డై' సమస్యగా కాంగ్రెస్ పేర్కొంది. ఓట్లు- గల్లంతైన వారి కోసం ఓ వెబ్ పోర్టల్‌ను కూడా ప్రారంభించింది. అందులో పోల్ ప్యానెల్ నుంచి ఓట్ల గల్లంతుకు వ్యతిరేకంగా నమోదు చేసుకోవడానికి, అధికారుల నుంచి జవాబుదారీతనం కోరడానికి, డిజిటల్ ఓటరు జాబితాల డిమాండ్‌కు మద్దతు తెలియజేయడానికి ఆ వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది.

## నేడు భారత్‌కు రానున్న శుభాన్షు శుక్లా

(మొదటి తరువాయి)

తెలిసిందే. ఐఎస్ఎస్ యాత్ర తర్వాత ఆయన తొలిసారి భారత్‌కు వస్తున్నారు. విమానంలో చిరునవ్వులు చిందిస్తూ దిగిన ఫొటోను శుభాన్షు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. స్నేహితులు, కుటుంబ సభ్యులను కలిసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు- తన పోస్టులో రాసుకొచ్చారు. ఆగస్టు 23న జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్నట్లు- పేర్కొన్నాయి. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా శుక్లా బృందం ఈ ఏడాది జూన్‌లో ఐఎస్-ఎస్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ మిషన్‌కు శుక్లా చీఫ్ పైలట్‌గా వ్యవహరించారు. ఐఎస్ఎస్‌లో 18 రోజుల పాటూ గడిపిన ఆయన 60కిపైగా శాస్త్రీయ పరిశోధనల్లో పాల్గొన్నారు. శుభాన్షు బృందం జులై 15న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది. ఇక అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారత వ్యోమగామిగా శుభాన్షు శుక్లా రికార్డు క్రియేట్ చేశారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ--11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు- ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్లి వచ్చిన రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టించారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్లి వచ్చిన తొలి భారతీయుడు కూడా ఇతనే కావడం విశేషం.

## ఆంక్షలపై పునరాలోచిస్తున్న ట్రంప్..

(మొదటి తరువాయి)

చర్చిస్తాను. అయితే.. ఈ అంశంపై త్వరగా ఆలోచించాలని అనుకోవడం లేదు. ఇప్పుడు రష్యా వ్యాపార భాగస్వాములపై రెండో దఫా ఆంక్షలు విధిస్తే వాళ్లు తట్టుకోలేరు' అని ట్రంప్ పేర్కొన్నారు. ఇదే ఇంటర్వ్యూలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశం ఫలవంతంగా సాగిందని పేర్కొన్న ట్రంప్ .. తమ మీటింగ్‌కు పదికి పది రేటింగ్ ఇచ్చారు. 50 శాతం సుంకాలు రష్యా నుంచి చమురు కొనేదేశాల్లో ఒకటైన భారత్‌పై 25 శాతం సుంకాలు ప్రకటించిన ట్రంప్.. వాటిని మరో 25 శాతానికి పెంచారు. ఫలితంగా రష్యా నుంచి ఇండియా దిగుమతి చేసుకునే చమురు, ఇతర వస్తువులకు చెల్లించాల్సిన సుంకం యాభైకి చేరింది. అంతేకాదు తన మాటల్ని పెడచెవిన పెట్టి రష్యాతో వ్యాపారం కొనసాగిస్తే.. రెండో దఫా ఆంక్షలు ఉంటాయని ట్రంప్ హెచ్చరించారు. అయితే.. అలస్కా సమావేశంతో అమెరికా అధినేత కాసింత దూకుడు తగ్గించారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని శాంతి ఒప్పందంతో ముగించాలని అనుకుంటున్న ఆయన.. ఆంక్షలపై కూడా వెనక్కి తగ్గేలా కనిపిస్తున్నారు. కానీ.. ట్రంప్ నిర్ణయం ప్రకటించేంత వరకూ నమ్మడానికి వీల్లేదు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ సత్తా చాటాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ బూత్ ఇన్‌ఛార్జ్‌లు, ముఖ్య నేతలతో మంత్రులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ఎర్రగడ్డ డివిజన్‌లో నేతలంతా ఐక్యంగా పని చేయాలని, అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్ బూత్ కో-ఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు- చేసుకోవాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. బూత్‌ల వారీగా డివిజన్‌లో ఉన్న 46 బూత్‌ల పరిధిలో సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే అది రాష్ట్ర అభివృద్ధికి సంకేతం అవుతుందన్నారు. తామంతా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని మంత్రులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత అజారుద్దీన్ సహా స్థానిక నేతలు పాల్గొన్నారు.

# హై అలెర్ట్..

(మొదటి తరువాయి)

కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపడతారని సీఎం తెలిపారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు- ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను



ముందుగానే సిద్ధంగా ఉంచాలని సీఎం ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని.... పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు- చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటు-వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటు-లో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం,పశునష్టం చోటుచేసు కోకుండా జాగ్రత్తలు వహించాలని సీఎం తెలిపారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# వర్ష నష్టాలు జరక్కుండా చూడండి

(మొదటి తరువాయి)



మంత్రి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు. 171 చోట్లలో ఇంకా కాజ్ వే, కల్వర్టులు వద్ద వరద ప్రవాహం ఉన్నట్లు- పేర్కొన్నారు. 108 రాకపోకలకు ఇబ్బంది ఉన్న ప్రాంతాలను గుర్తించినట్లు- చెప్పారు. 71 చోట్ల క్లియర్ చేయగా.. మిగతా చోట్ల సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు- వివరించారు. వాగుల వెంట 58 కి.మీ రోడ్డు కోతకు గురైందని, అందులో 378 మీటర్ల రోడ్డును ప్రభుత్వం మూసివేసిందని తెలిపారు. మొత్తంగా 147 చోట్లలో కాజ్ వే, మైనర్ బ్రిడ్జిలు, కల్వర్టులు తాత్కాలికంగా, శాశ్వతంగా పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు- వెల్లడించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అవసరమైతే తప్ప రావొద్దని మంత్రి సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు కల్వర్టులు, లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల వద్ద ఇంజినీర్లు విధిగా తరచూ క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలన్నారు. ప్రాణనష్టం జరగకుండా ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలన్నారు. అందుకు పోలీస్, విద్యుత్, రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీ రాజ్ శాఖల విభాగాలతో ఆర్ అండ్ బీ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రజా రవాణాకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తెగిన రోడ్లు, కల్వర్టులు వద్ద తాత్కాలిక పునరుద్ధరణ చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. అధికారులు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండాలని, క్షేత్ర స్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు.

## కాళేశ్వర..మేడిగడ్డను కూల్చే కుట్రలు

(మొదటి తరువాయి)

పురోగతి లేదన్నారు. పేలుళ్లు జరిగిన ప్రాంతాన్ని సీజ్ చేసి, కారణాలపై అన్వేషణ జరగాలి కదా?మొత్తం వ్యవహారంపై సీబీఐ లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చే కుట్ర చేశారని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కుట్ర వెనుక కాంగ్రెస్, బీజేపీ ఉన్నాయని ఆర్ఎస్పీ ఆరోపించారు. తెంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం పట్ల సంచలన ఆధారాలను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బయటపెట్టారు. 2023వ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన సాయంత్రం 6:20 గంటలకు, మేడిగడ్డ పిల్లర్ల వద్ద భారీ శబ్ధాలు వచ్చాయని మేడిగడ్డ అసిస్టెంట్ ఇంజనీర్ రవికాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు 2023 సంవత్సరం అక్టోబర్ 22వ తేదీన మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ ఇంజనీర్ ఫిర్యాదు చేశారు. ఇంతవరకు ఆ ఎఫ్ఐఆర్ పట్ల చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆర్ఎస్పీ నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చే కుట్ర చేశారు. ప్రాజెక్టు పిల్లర్‌కు పగుళ్లు రావు.. క్రస్ట్ గేట్లకు వస్తే రావొచ్చేమో. ఇంటి నిర్మాణానికి సంబంధించిన పిల్లర్లకు కూడా పగుళ్లు రావు.. ఉష్ణోగ్రత తేడాతో గోడలకు పగుళు వస్తాయి కానీ కాళేశ్వరం ప్రాజెక్టులోని ఒక్కటే 20వ నెంబర్ పిల్లర్‌కి క్రాక్ వచ్చిందంటే, కచ్చితంగా బ్లాస్ట్ జరిగిందనే అనుమానాలు ఉన్నాయని ఆర్ఎస్పీ అనుమానం వ్యక్తం చేశారు. అసలు ఏమాత్రం వరద లేని సమయంలో మేడిగడ్డ బ్యారేజీ ఎలా కుంగిపోయింది.. అది కూడా ఒక్క పిల్లరే ఎలా కుంగిపోతుంది. 2022లో రికార్డు స్థాయిలో వరదలు వచ్చినా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీలు తట్టు-కున్నాయి. మేడిగడ్డలో ఒక్క పిల్లర్ మాత్రమే ఎందుకు కుంగిపోయింది. కిషన్ రెడ్డి లేఖ రాయగానే ఎన్‌డీఎస్ఏ వచ్చింది. ఉత్తరాఖండ్‌లో మొత్తం డ్యామ్ కొట్టు-కునిపోతే ఎందుకు ఎన్డీఎస్ఏ అక్కడికు వెళ్ళలేదు. మేడిగడ్డ వద్ద పేలుళ్ల శబ్దాలపై ఎన్డీఎస్ఏ ఎందుకు మాట్లాడటంలేదు. మహదేవ్‌పూర్ పోలీసులు వెంటనే విచారణ చేసి ఉండాలి. అసాంఘిక శక్తులు రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డి ఇంకా ఎవరైనా అనేది తేల్చాలి. ఈ ముగ్గురి మొబైల్ ఫోన్స్ డేటా చెక్ చేస్తే వెంటనే దొరికేవాళ్ళు . భూపాలపల్లి పోలీసులు అప్పుడు వెంటనే పిల్లర్ల శాంపిల్స్, భూమి శాంపిల్, అక్కడ ఉండే మీటర్ రీడింగ్స్, సిస్మిక్ డేటా, కాల్ డీటెయిల్స్ తీసుకొని ఉండాల్సింది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

## రజనీకాంత్ స్టైలే వేరు

(మొదటి తరువాయి)

నటుడిగా అయిదు దశాబ్దాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నారు. సినీ జీవితంలో స్వర్ణోత్సవం చేసుకుంటున్న సూపర్ స్టార్ రజనీకాంత్‌కి హృదయ పూర్వక శుభాకాంక్షలు. ఆయన ప్రయాణం ఎందరికో స్ఫూర్తిగా నిలిచింది. ప్రతినాయక పాత్ర పోషించినా, కథానాయకుడిగా మెప్పించినా తనదైన స్టైల్‌ను చూపించి ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేశారు.ఆయన నడకలో, సంభాషణలు పలకడంలో, హావభావ విన్యాసంలో ప్రత్యేకతను చూపిస్తారు. రజనీకాంత్‌స్టైల్‌కి నవతరం ప్రేక్షకుల్లోనూ అభిమానులున్నారు. నటు-డిగా స్వర్ణోత్సవ సంబరాలు చేసుకుంటున్న రజనీకాంత్ మరిన్ని విభిన్న పాత్రలతో సినీ ప్రియులను మెప్పించాలని ఆకాంక్షిస్తున్నాను. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు అందించాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.

## పోలవరంను కూలవరం అనగలరా?

(మొదటి తరువాయి)

కాఫర్ డ్యామ్ రెండోసారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించట్లేదా అని ప్రశ్నించారు. మేడిగడ్డలో 2 పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్, భాజపా నేతలకు పోలవరాన్ని కూలవరం అనే ధైర్యం ఉందా అని కేటీఆర్ ప్రశ్నంచారు.జాతీయ హోదా ఇచ్చి మరీ.. సాక్షాత్తూ ఎన్డీఏ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం కాఫర్ డ్యామ్, రెండో సారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరంలోని మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని కారుకూతలు కూసిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు 'పోలవరంను.. కూలవరం' అనే దమ్ము ధైర్యం ఉందా..? అని అడిగారు.తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా..? అని ప్రశ్నించారు. ఏకంగా 10 అడుగుల వెడల్పు.. 7 నుంచి 8 అడుగుల లోతుకు కుంగిన పోలవరం కాఫర్ డ్యామ్‌ను గుట్టుచప్పుడు కాకుండా ఏపీలో యుద్ధప్రాతిపదికన రిపేర్ చేస్తుంటే.. తెలంగాణలో మాత్రం 20 నెలలు కావస్తున్నా మేడిగడ్డ బ్యారేజీ వద్ద తట్టెడు సిమెంట్‌కు దిక్కులేకపోవడానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి మూర్ఖత్వమే అని కేటీఆర్ మండిపడ్డారు. 2020లో పోలవరం డయాఫ్రం వాల్ రెండేండ్లకే కొట్టుకుపోయినా ఇప్పటికీ ఉలుకు లేదు, పలుకూ లేదు. మరోసారి ఏపీలో పోలవరం కాఫర్ డ్యామ్ గోదావరిపాలైనా, ఇటు- తెలంగాణలో ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి 8 మంది మరణించినా ఇప్పటికీ ఎన్డీఎస్ఏ అడ్రస్ లేదు. పంజాబ్‌నే తలదన్నే స్థాయిలో తెలంగాణలో వ్యవసాయ విప్లవాన్ని సృష్టించి, దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రైతును తీర్చిదిద్దిన కేసీఆర్‌పై కక్షతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సాగిస్తున్న మూకుమ్మడి కుట్రలను కాలరాస్తాం.. తెలంగాణకు జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టును కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. జై తెలంగాణ.. జై కాళేశ్వరం.. అని కేటీఆర్ నినదించారు.

## రాహుల్ విమర్శలకు స్పందించనున్న ఈసీ

(మొదటి తరువాయి)




ఏర్పాటుకు ముందుకు రావడం గమనార్హం. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే సమయంలో తప్ప.. ఇతర అంశాలపై ఎన్నికల సంఘం అధికారికంగా విలేకరుల సమావేశం నిర్వహించడం చాలా అరుదు. ఆదివారం నిర్వహించనున్న మీడియా సమావేశం వెనుక అసలు కారణాన్ని వెల్లడించనప్పటికీ.. కొంతకాలంగా ఈసీపై వెల్లువెత్తుతున్న ఆరోపణలకు సంబంధించినదని అధికారులు తెలిపారు. ప్రతిపక్షాలు 'ఓటు- చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని ఈసీ ఇప్పటికే తప్పుపట్టింది. తప్పుడు కథనాలకు కారణమయ్యే ప్రచారాన్ని చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది.బిహార్‌లో ఓట్ల ప్రత్యేక సమగ్ర సవరణ, ఓట్ల చోరీపై ప్రతిపక్షాలు కొంతకాలంగా పెద్దఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్లు- చోరీకి గురయ్యాయని రాహుల్ గాంధీ ఇటీవల ఆరోపించారు. కర్ణాటకలోని ఒక్క మహాదేవపుర నియోజకవర్గంలోనే లక్ష ఓట్ల చోరీ జరిగిందన్నారు. ఈ ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని ఎన్నికల సంఘం కోరింది. లేనిపక్షంలో దేశానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ పరిణామాల నడుమే కీలక సమావేశానికి సిద్ధమైనట్లు- తెలుస్తోంది.

## 2025 ఆగస్టు 17, ఆదివారం




మాసం -పక్షం

శ్రావణ మాసం (అమాంత)

కృష్ణపక్షం

తిథి

**నవమి:** ఆగస్టు 16 ఉద. 09:34 -ఆగస్టు 17 ఉద. 07:24 వరకు

**దశమి:** ఆగస్టు 17 ఉద. 07:24 - ఆగస్టు 18 ఉద. 05:28 వరకు

నక్షత్రం

**కృతిక:** ఆగస్టు 16 ఉద. 06:05 - ఆగస్టు 17 ఉద. 04:38 వరకు

**రోహిణి:** ఆగస్టు 17 ఉద. 04:38 - ఆగస్టు 18 మధ్యాహ్నం 01:02 వరకు

శుభ సమయాలు

**బ్రహ్మ ముహూర్తం:** ఉదయం 4:27 - 5:14

**అభిజిత్ ముహూర్తం:** మధ్యాహ్నం 11:55 - 12:46

**అమృతకాలం:** రాత్రి 9:43 - 11:14

అశుభ సమయాలు

**రాహుకాలం:** సాయంత్రం 5:00 - 6:35

**యమగండం:** మధ్యాహ్నం 12:21 - 1:56

**దుర్ముహూర్తం:** ఉదయం 4:47 - 5:38 & సాయంత్రం 6:09 %- 7:00

**వర్జ్యం:** ఉదయం 8:59 - 10:30

# ఇస్కాన్ ప్రచారకేంద్రంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





**యాచారం ,ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత భావనను పెంపొందించుకోవాలని దేవేందర్ గుప్త దాస్ అన్నారు. యాచారం మండలం మాల్ గ్రామంలో ప్రొద్దుటూరి దేవేందర్ గుప్త దాస్ ఆధ్వర్యంలో ఇస్కాన్ ప్రచార కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. ఇక్కడ కృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక అభిషేకం పూజలు కార్యక్రమలు నిర్వహించారు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కృష్ణుడిని దర్శించుకున్నారు. ఈ సంద్భంగా దేవేందర్ దాస్ మాట్లాడుతూ ఇస్కాన్ (ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్షియస్‌నెస్) అనేది కృష్ణుడిని ఆరాధించే ఒక సంస్థ. ప్రపంచవ్యాప్తంగా ఇస్కాన్ దేవాలయాలు ఉన్నాయి మరియు కృష్ణాష్టమి పండుగను ప్రతి సంవత్సరం ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు.

కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా జరిగే కొన్ని ముఖ్యమైన **కార్యక్రమాలు:**

**ప్రత్యేక పూజలు:**
కృష్ణుడి విగ్రహానికి అభిషేకం, అలంకరణ చేసి, నైవేద్యాలు సమర్పిస్తారు.

**భజనలు, కీర్తనలు:**
కృష్ణుడిని కీర్తిస్తూ భజనలు, కీర్తనలు పాడతారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు:**
నృత్యాలు, నాటికలు, పాటలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ప్రసాదం పంపిణీ:**
భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తారు.

ఈ వేడుకల్లో పాల్గొనడం ద్వారా భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతారు అని చెప్పారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ జి ఫౌండేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరి రవీందర్ గుప్తా, సురేందర్ గుప్తా, పోలే అశోక్ గుప్త ,కనిగిరి గోవర్ధన్ గుప్త మరియు ఇస్కాన్ భక్తులు పాల్గొన్నారు .

## సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన డీజే అసోసియేషన్



**దేవరకొండ, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వినాయక చవితి నిమజ్జన సందర్భంగా డీజే పర్మిషన్ కోరుతూ డీజే అసోసియేషన్ సభ్యులు దేవరకొండ సీఐని మర్యాదపూర్వకంగా కలిశారు.
సీఐ మాట్లాడుతూ "నియమ నిబంధనలు పాటిస్తూ డీజేలు నిర్వహించాలి" అని సూచించారు. యూనియన్ అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో త్వరలో సభ ఏర్పాటు చేసి మార్గదర్శకాలు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, ప్రశాంత్, మంగులాల్, సైదులు, హరీష్, లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల్లో వేగంగా అభివృద్ధి పనులు

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

ఆరుట్లలో మహారాజ్ యువజన సంఘం భవనానికి స్లాబ్ నిర్మాణం



**మంచాల,ఆగస్టు 16 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాలలో అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు శనివారం ఆరుట్ల గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో మంజురైన రూ. 5 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న మహారాజ్ యూత్ యువజన సంఘం భవనానికి స్లాబ్ వేయడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా అధిక నిధులు తెచ్చి అభివృద్ధిలో ముందంజలో ఉంచుతున్నారని అన్నారు ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, కాంగ్రెస్ పార్టీనాయకులు మార సురేష్ ,బుట్టి కృష్ణ, కంబాలపల్లి బుగ్గరాములు, పంబాల శివకుమార్ ,నూకం మల్లేష్ , బైకని ఐలయ్య , నూకం జంగయ్య నూకం రాయుడు నూకం యాదయ్య ఆవశ్రీశైలంనూకం రాజు ఆవ విగ్నేష్ తలారి నాగరాజు నూకం రమేష్ తలారి శంకరయ్య నూకం భాస్కర్ చీమర్ల లింగం చీమర్ల శ్రామిక్ బోయిని పవన్ వెంకట్ రెడ్డి బోయిని ప్రశాంత్ నూకం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన శ్రీరాములు యాదవ్



**బాలాపూర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు కృష్ణాష్టమి సందర్భంగా ఇస్కాన్ మందిరం, వెంకటేశ్వర స్వామి ఆలయం, రాధాకృష్ణ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. "శ్రీకృష్ణ జీవితం ధర్మానికి, నైతికతకు ప్రతిరూపం. యువత ఆయన బోధనలను ఆదర్శంగా తీసుకోవాలి" అని ఆయన పేర్కొన్నారు. హిందూ బంధువులకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి, తులసి ముకేశ్, బిక్షపతి చారి, గోవర్ధన్ రెడ్డి, సునీత, శ్రీకాంత్ గౌడ్, గాజుల మధు, రాజశేఖర్, నిఖిల్ సింగ్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలపై స్పందించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**ఆల్విన్ కాలనీ, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎల్లమ్మ చెరువు పెట్రోల్ బంక్ వద్ద మ్యాన్‌హోల్స్ నుంచి వరద నీరు పొంగి రోడ్డు మీద ప్రవహిస్తున్న సమస్యపై కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్పందించారు. జిహెచ్ఎంసి, జలమండలి, హైడ్రా అధికారులతో కలిసి పరిశీలించారు. "డ్రైనేజీ పైప్ లైన్ డ్యామేజ్ కావడంతో సమస్య ఏర్పడింది. ఇటాచి యంత్రంతో మరమ్మత్తులు జరుగుతున్నాయి. ట్రాఫిక్ నిలిచిపోకుండా, ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి" అని అధికారులకు సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ, ఎమర్జెన్సీ టీమ్స్ అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో రమేష్, శ్రీనివాస్, రవి కుమార్, శివ, కాలనీవాసులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటలక్ష్మమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు

**అమ్రాబాద్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అమ్రాబాద్ మండల కేంద్రంలో జరిగిన శ్రీ వెంకటలక్ష్మమ్మ తల్లి ఉత్సవాల సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, ఆయన సతీమణి సీబీఎం ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ అనురాధ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గౌడ సంఘం ప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## కాలనీల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు

-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**షాద్‌నగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
6, 9వ వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. 9వ వార్డులో విద్యుత్ నియంత్రికలు ప్రారంభించి, సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు వంటి సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. "15 రోజుల్లో విద్యుత్ పనులు పూర్తి చేశాం. దసరా లోపు మిగతా అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం" అని హామీ ఇచ్చారు. సాయిబాబా, టీచర్ కాలనీల్లో మహిళలు సమస్యలు వివరించారు. స్థానిక నేతలు, అధికారులు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాబర్ ఖాన్, కొంకళ్ల చెన్నయ్య, తిరుపతిరెడ్డి, ఇబ్రహీం, ప్రవీణ్, ఖదీర్, కాలనీవాసులు, మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

## పీహెచ్.డి. పట్టా అందుకున్న సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్




**దేవరకొండ,ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండ మండలం కొమ్మపల్లి గ్రామానికి చెందిన సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కు గ్రేస్ సింహాసనం థియోలాజికల్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ అనుబంధ భారతదేశం తెలంగాణ హైదరాబాద్ వారు సూరవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ లో ఏర్పాటు చేసినటువంటి స్నాతకోత్సవంలో వీరు చేసినటువంటి పరిశోధనలకు ఎనాలిసిస్ అఫ్ సోషియో రిలీజియస్ ఇంపాక్టు అంశంపై పరిశోధన చేసినందుకు దేశంలో ఉన్నటువంటి వివిధ మతాలు సమాజంపై ఎలాంటి ప్రభావాన్ని చూపు తున్నయి వాటి ప్రభావం జీవనశైలి సామాజిక, ఆర్థిక అంశాలపై పరిశోధన చేసచేసినందు కూ గాను యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ చింత జాన్ డేవిడ్ చేతుల మీదుగా పిహెచ్డి పట్టాను అందించారు రిజిస్టర్ నెల్సన్ కూడా పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఈనెల 18న ఉచిత కంటి వైద్య శిబిరం



**ఆమనగల్లు, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఈనెల 18న లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. మండల పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆధార్ కార్డు లేదా గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు.

# ఫుట్‌పాత్ వ్యాపారుల జీవనోపాధిని కాపాడాలి

## ఎమ్మెల్యే మాధవరం



**కూకట్పల్లి, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కేపిహెచ్బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తో కలిసి 4వ ఫేస్‌లో పర్యటించారు. ఫుట్‌పాత్‌పై చిరు వ్యాపారులు, నిరుపేదల జీవనోపాధికి ఇబ్బంది కలిగే చర్యలు తీసుకోకూడదని జిహెచ్ఎంసి అధికారులకు సూచించారు "కేసీఆర్ పాలనలో చిరు వ్యాపారులకు అండగా ఉండేవారు. నేటి ప్రభుత్వం వారి పొట్ట కొడుతోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. నాన్ వెజ్ మార్కెట్ పరిసరాల్లో ఎవరికీ ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

# సతీష్ యాదవ్‌కు డాక్టరేట్



**వనపర్తి,ఆగస్టు 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
16 ఆగస్టు 2025న పాండిచ్చేరిలో గ్లోబల్ అక్రిడేషన్ కౌన్సిల్, పాండి యూనివర్సిటీ ఆధ్వర్యంలో, యునైటెడ్ నేషన్ నేషనల్ పీస్ యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు, వనపర్తి మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ కి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు.
25 ఏళ్లుగా సామాజిక సేవలో, ముఖ్యంగా గత 18 ఏళ్లుగా ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటానికి గుర్తింపుగా ఈ గౌరవం లభించింది.
ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ – "నా సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ఇవ్వడం గర్వకారణం. ఇది మరింత బాధ్యతను కల్పించింది. వనపర్తి ప్రజలకు కృతజ్ఞతలు" అన్నారు.

# శ్రీశ్రీశ్రీ పోచమ్మ విగ్రహ పునః ప్రతిష్ఠాపన.. పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి



**యాచారం, ఆగస్టు16 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాచారం మండలం గడ్డ మల్లయ్య గూడా గ్రామం శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహంతో గ్రామం పచ్చగా ఉండాలని ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవాలయ కమిటీ సభ్యులు తదితలు పాల్గొన్నారు.

---



కన్హశాంతి వనం చేగూర్ గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలకు విచ్చేస్తున్న రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు కు స్వాగతం పలికిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్, మరియు కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు జె సుదర్శన్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు

---

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలతో సరస్వతీ శిశుమందిర్ కళకళ




**కరీంనగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించి అందరినీ ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ సముద్రాల రాజమౌళి శ్రీకృష్ణుని జీవితం, ఉపదేశాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ఉత్సాహం నింపారు.
ఉట్టి కొట్టే కార్యక్రమం సందడిగా సాగింది. ఈ వేడుకలో డా. ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, తణుకు మహేష్, రమణాచారి, మేచినేని దేవేందర్, నాళ్ల సత్య విద్యాసాగర్, తల్లిదండ్రులు, ఆచార్యులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన ప్రణవ్ జన్మదిన వేడుకలు



**హుజురాబాద్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రజా సంక్షేమం కోసం రాజకీయాల్లోకి వచ్చిన హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ జన్మదినాన్ని అభిమానులు, కార్యకర్తలు ఘనంగా జరిపారు. అర్ధరాత్రి నుంచే వేడుకలు ప్రారంభమయ్యాయి. పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి, స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వీరజనుల త్యాగాలను స్మరించారు. సోషల్ మీడియా వేదికగా పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. మండల, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో హుజురాబాద్, జమ్మికుంటలో రక్తదాన శిబిరాలు నిర్వహించారు. సింగపూర్, హనుమాన్ దేవస్థానం, ఇల్లందకుంట, జమ్మికుంట ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని కేక్ కట్ చేసి, ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. "నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటాను" అని ప్రణవ్ పేర్కొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు




**కనగల్లు ,ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కనగల్ మండల పరిధిలోని దోరెపల్లి గ్రామంలో శనివారం ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు సాయంత్రం ఉట్టి కొట్టే కార్యక్రమానికి గ్రామ ప్రజలు అందరూ హాజరై వీక్షించారు ఉట్టి కొట్టిన వారికి యాదవ సోదరులకు గ్రామస్తులు ఘనంగా సన్మానం చేశారు.

### ఉట్లు కొట్టిన వారిని ఘనంగా సన్మానించిన

# సామాజిక కార్యకర్త

-సునీత -నరేంద్ర గౌడ్



**కనగల్లు, ఆగస్టు 16 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఘనంగా సన్మానించిన సామాజిక కార్యకర్త సునీత -నరేందర్ గౌడ్ ప్రథమంగా ఉట్టికొట్టిన వారికి 3016 రూపాయలు మరియు ద్వితీయ బహుమతిగా 2016 రూపాయలు ఇచ్చి యాదవ సోదరులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు ప్రజలు పాల్గొన్నారు.

# భక్తాంజనేయ స్వామి జారత మహోత్సవంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్



**అడవిదేవులపల్లి, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బాల్నేపల్లి, చిట్యాల గ్రామాల్లో నిర్వహించిన శ్రీ శ్రీ భక్తాంజనేయ స్వామి జారత మహోత్సవంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. స్వామివారికి దర్శనం, ప్రత్యేక పూజలు, అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో గ్రామస్థులతో కలిసి పాల్గొన్నారు .ఈ సందర్భంగా బిఎల్ఆర్ బ్రదర్స్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



**బౌరంపేట్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బౌరంపేట్ ప్రాంతానికి చెందిన 200 మంది బిఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీనియర్ నాయకుడు సాల్మన్ రాజ్ ఆధ్వర్యంలో, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కండువా కప్పించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందని, ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం అందిస్తున్నదని తెలిపారు. కాలనీల అభివృద్ధిలో తన నిబద్ధతను స్పష్టం చేశారు. 60 గజాలు, లక్ష్మీ నగర్, ఇందిరమ్మ కాలనీల్లో సీసీ రోడ్లు, నీటి సమస్యలపై స్పందించిన హన్మంత్ రెడ్డి మున్సిపల్ ఫండ్స్ ద్వారా రోడ్లు, బోర్ వెల్స్ మంజూరు చేయించి శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ జీవన్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సారెడ్డి, బాల్ రెడ్డి, సల్మన్ రాజ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ నరసింహ నగర్ కమ్యూనిటీ హాల్ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు...

## హాజరైన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి....





**మల్లాపూర్, ఆగస్టు 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక మల్లాపూర్ హైదరాబాద్ శాఖ వారి ఆధ్వర్యంలో న్యూ నరసింహ నగర్ కమ్యూనిటీ హాల్ లో నాలుగు రోజులపాటు జరగనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కృష్ణ మండపం వద్దకు వచ్చి కృష్ణాష్టమి వేడుకలు ప్రారంభం చేయడం జరిగినది. ఎమ్మెల్యే తో పాటు మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ వార్డు కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాసు మరియు మాజీ కార్పొరేటర్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత భక్తులు, కాలనీ ప్రెసిడెంట్, ప్రజలు ఇతర రాజకీయ నాయకులు పాల్గొన్నారు. నిర్వాహకులు, అతిథులకు త్రైత సిద్ధాంత గ్రంథములు అందించిడమైనది. ఇదిలా ఉండగాఈ వేడుకలు పల్లకి సేవ మరియు ఊరు ఎరగింపు కార్యక్రమం తో ఈ నెల 19 తో ముగియనున్న విషయం తెలిసిందే.

# అయిత లక్ష్మీబాయికి మంత్రి వివేక్ నివాళి

**వల్లెంకుంట, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి తల్లి లక్ష్మీబాయి ఇటీవల మృతి చెందగా, శనివారం జరిగిన దశదిన కర్మ కార్యక్రమంలో కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. చిత్రపటానికి పూలమాలలు వేసి, కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మంత్రి అభిమానులు పాల్గొన్నారు.




# నీలగిరి ఎక్స్ ప్రెస్ కథనంతో రోడ్లకు మరమ్మతులు


**యాదాద్రి,ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఇటీవల కురుస్తున్న వర్షాలకు రహదారులు గుంతల మయంగా మారాయి. భువనగిరి మండలం అనాజీపురం నుంచి బీబీనగర్ మండలం జంపల్లికి వెళ్లే ప్రధాన అంతర్గత రహదారి పూర్తిగా ధ్వంసమవడంతో ఆయా గ్రామాలకు వెళ్లే వాహనాదారులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా అనాజీపురం నుంచి రెడ్డినాయక్ తండా, మీట్ తండా, బొల్లేపల్లి గ్రామాలకు ఈ రహదారి గుండానే వాహనాదారులు రాకపోకలు కొనసాగిస్తున్నారు. కాగా రెడ్డినాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని మీట్ తండా శివారులో బొల్లేపల్లి కాల్వలోని మూసి నీరు పొంగిపొర్లడం, అకాల వర్షాలతో ఈ రహదారి పూర్తిగా




ధ్వంసమైంది. దీనిపై నీలగిరి ఎక్స్ ప్రెస్ శనివారం ' రోడ్డుపై గుంతలను పూడ్చరూ' అంటూ ఓ కథనం ప్రచురించింది దానిపై స్పందించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ రహదారి మరమ్మతులకు నిధులు మంజూరు చేసి సమస్యలను పరిష్కరిస్తామని స్థానికులకి హామీ ఇచ్చారు. స్థానికులు నీలగిరి ఎక్స్ ప్రెస్ కు ప్రత్యేక కృత్షతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాన్వాయ్కి ఓవర్ స్పీడ్ చలానాలు





**హైదరాబాద్,ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** పరిమితికి మించి ప్రయాణిస్తే ఎవరికైనా చలానా తప్పదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాన్వాయ్‌లోని ఓ కారుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు చలానా విధించారు. వేర్వేరు సందర్భాల్లో పరిమితికి మించి వేగం కారణంగా 18 చలాన్లు నమోదయ్యాయి. ఈ విషయం "నీలగిరి ఎక్స్ ప్రెస్" దినపత్రిక దృష్టికి వచ్చింది పరిమితికి మించి వేగంగా ప్రయాణిస్తే ఆ వాహనం కెమెరాకు చిక్కకమానదు. క్షణాల్లో చలాను నమోదవుతుంది. ఇదే క్రమంలో ముఖ్యమంత్రి వాహనశ్రేణికి కూడా చలానా తప్పలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాహనశ్రేణిలోని టీజీ 09ఆర్ఆర్ 0009 నంబరు గల ఓ వాహనానికి 18 చలాన్లు విధించారు. వెల్దండ,శంషాబాద్,లంగర్ హౌస్, బంజారాహిల్స్, నర్సింగి,నల్గొండ, గచ్చిబౌలి,సైఫాబాద్ పరిధుల్లో వేర్వేరు సందర్భాల్లో పరిమితికి మించిన వేగం కారణంగా మొత్తం రూ.17795/- ల చలాన్లు నమోదయ్యాయి. మరి అధికారులు స్పందించి వెంటనే పెండింగ్ చలనాలు క్లియర్ చేస్తారా లేదా అనివేచి చూడాలి.

# మహిళా కూలీలకు,కూలి రేట్లు పెంచాలి

**-వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ.**

**-సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కంబాలపల్లి ఆనంద్.**



**దేవరకొండ, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దేవరకొండ పట్టణంలోని భవన నిర్మాణ కార్మికుల అడ్డాలో గ్రామీణ ప్రాంతాల నుండి వస్తువు మహిళా కార్మికుల సమస్యలపై వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ, ఆనంద్ ఆరా తీశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయం యాంత్రికరణ పెరిగిన తర్వాత ఉపాధి లేక పట్టణాలకు భవన నిర్మాణ పనుల కోసం వలస వస్తున్నారని వారికి పనికి తగిన వేతనం అందడం లేదని పని ప్రదేశాలలో లైంగిక వేధింపులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెలలో 15 రోజులకు మించి పని దొరకడం లేదని ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా పేర్లు నమోదు చేసుకొని పని కల్పించాలని డిమాండ్ చేశారు. నిర్మాణ కార్మికుల అడ్డాప్రదేశాలలో మహిళలకు మౌలిక సదుపాయాలు బాత్రూం లు షెడ్లు ఏర్పాటు చేయాలని, ఇండ్లు లేని నిరుపేద నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల స్థలం ఇచ్చి కేంద్రం 10 లక్షలు ఐదు లక్షలు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. పురుషులతో సమానంగా మహిళలు పనిచేస్తున్న ఇచ్చే కూలిలో వ్యత్యాసం ఉంటుందని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఉడుగుండ్ల రాములు మండల నాయకురాలు రెడ్డిమల్ల లక్ష్మమ్మ, తంగిరాల సైదమ్మ, మాచర్ల సునీత, రామావత్ జయసుధ, సుగునమ్మ, లక్ష్మమ్మ యాదమ్మ, సోప్పెరా మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ సమితి యొక్క లక్ష్యాలు మరియు మిషన్

**లక్ష్యం**

సుస్థిరమైన, ఆరోగ్యకరమైన జీవనవాతావరణం కోసంపర్యావరణాన్ని రక్షిస్తూ, ప్రజల ఆరోగ్యం, ఆయుష్షు పెంపుకు కృషి చేయడం.

**మిషన్**

- శాస్త్రీయ పద్ధతుల్లో పర్యావరణ పరిరక్షణ
- గాలి, నీరు, నేలపై కాలుష్య నివారణ
- విద్య, సాంకేతికతతో ప్రజల్లో అవగాహన
- యువతకు పది వేల ఉద్యోగ అవకాశాలు
- అభివృద్ధి -పర్యావరణాన్ని సమతుల్యంగా ముందుకు నడిపించడం
- మాదకద్రవ్యాల రహిత భారత దేశ ఆవిష్కరణ
- భారతీయ సాంప్రదాయాల విస్తృత ప్రచారం

పర్యావరణ పరిరక్షణ సమితి
చెట్టు = అమ్మ
Reg No. 643/2025
Nurture Nature, Promote Wellness

# వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే జీఎస్సార్ పర్యటన





**భూపాలపల్లి, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పట్టణంలోని 19వ వార్డు రెడ్డి కాలనీలో వర్షాల కారణంగా వరద నీరు ఇళ్లలోకి చేరిన నేపథ్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బాధితులను పరామర్శించారు. డ్రైనేజీ సమస్యపై స్పందించి, వెంటనే పనులు ప్రారంభించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ పోల్‌లకు దూరంగా, మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని సూచించారు.ఈ పర్యటనలో కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

**గనుపసముద్రం బ్రిడ్జి, చెరువు కట్ట పరిశీలన**

గణపురం మండల కేంద్రంలో చెరువు కట్ట, మత్తడి క్రింద ఉన్న బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్, అధిక లోడ్‌తో వచ్చే లారీల వల్ల ప్రమాదం పొంచి ఉందని పేర్కొన్నారు. లారీలను దారి మళ్లించాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఇరిగేషన్ అధికారులు, కాంగ్రెస్ నేతలు ఈ పర్యటనలో పాల్గొన్నారు.



**తక్కళ్లపల్లి గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు**

## వర్షపు నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ పమేలా



**కరీంనగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భారీ వర్షాల నేపథ్యంలో రానున్న రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలని, వర్షపు నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కట్టరాంపూర్ పరిధిలోని గౌతమినగర్, అలుగునూర్ చౌరస్తాలను మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, డీఆర్ఎఫ్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. డ్రైనేజీ లేకపోవడంతో వరద నీరు రోడ్లపై నిలుస్తుండటాన్ని గమనించి, ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఇరిగేషన్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని, నాలాలు శుభ్రం చేసి, చెత్తాచెదారం లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ పర్యటనలో డీఈ వెంకటేశ్వర్లు, ఏసీపీ శ్రీధర్, రెవెన్యూ అధికారులు, డీఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి సందర్భంగా సాంస్కృతిక పోటీలు

### – విజేతలకు బహుమతులు



**కరీంనగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా కళాభారతి ఆడిటోరియంలో సకల కళ సాంస్కృతిక సంఘం, ప్రవీణ్ సల్వాజి మ్యూజికల్ గ్రూప్ ఆధ్వర్యంలో వేషధారణ పోటీలు ఘనంగా నిర్వహించారు. కృష్ణుడు, గొల్లభామల వేషధారణలో చిన్నారులు ప్రదర్శనలు ఇచ్చి ఆకట్టుకున్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. నృత్య ప్రదర్శనలో ఉత్తమంగా నిలిచిన విద్యార్థికి 5,016 బహుమతి అందించారు. బ్లూ మెన్ మాస్టర్ రామకృష్ణ న్యాయనిర్ణేతగా వ్యవహరించి 9 మంది విజేతలను ఎంపిక చేశారు. రాధాకృష్ణ భజన మండలి, శ్రోతలను అలరించిన ప్రదర్శనలు, కళాకారులపై ప్రశంసలు వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి, ప్రవీణ్ సల్వాజి, డా. విష్ణు దాసు, బుర్ర నటరాజు, శ్రీధర్ గౌడ్, సంధ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కె.వి.యన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దయ్య యాదవ్



**వంగూరు, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లిలో రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు కె.వి.యన్ రెడ్డి నివాసంలో బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఓబీసీ సెల్ నాయకులు రాములు యాదవ్, నిరంజన్, ప్రజాపతి, అంకిల్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొత్తపేట యాదవ సంఘం ఆధ్వర్యంలో గోపూజ అన్నదాన కార్యక్రమం

**హైదరాబాద్: ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఘనంగా హైదరాబాద్ లోని కొత్తపేట యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం రాత్రి గోపూజ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈశ్వరమ్మ యాదవ్ హాజరై మాట్లాడారు. కొత్తపేట యాదవ సంఘం ఆధ్వర్యంలో గోపూజ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. రాబోయే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షులు తోట శ్రీనివాస్ యాదవ్, గోపాల్ యాదవ్, తోట కృష్ణ, సురేష్ యాదవ్, వెంకటేష్ యాదవ్, మధు యాదవ్, వెంకటేష్ గుప్తా, శ్రీనివాస్ యాదవ్, తోట రఘు యాదవ్, తదితరులు పాల్గొన్నారు

## దుందుభి నదిపై వంతెన నిర్మిస్తానని ఎమ్మెల్యే వంశీకృష్ణ హామీ



**అచ్చంపేట, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మన్నెవారిపల్లి దేవరకొండ మార్గంలో దుందుభి వాగుపై రాకపోకలు నిలిచిపోవడంతో స్వయంగా ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ, ప్రజల సౌకర్యార్థం హై లెవెల్ వంతెన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో వంతెన నిర్మాణం చేపడతామని గ్రామస్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామనాథం, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో కృష్ణాష్టమి సందడి

### – చిన్నారుల వేషధారణకు హర్షధ్వానాలు





**షాద్‌నగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బాలగోకుల సమితి ఆధ్వర్యంలో బీజేపీ నేత నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి నిర్వహించిన శ్రీకృష్ణ వేషధారణ పోటీలు కళాభరితంగా సాగాయి. కృష్ణయ్యలు, గోపమ్మలు వేషధారణలో అలరించి భక్తులకు ఆనందాన్ని పంచారు. అతిథులుగా డా. చందులాల్ రాథోడ్, డా. అనురాగ్ రెడ్డి, అందె బాబయ్య పాల్గొని విజేతలకు బహుమతులు, నగదు పురస్కారాలు అందజేశారు. అద్విత్, వైష్ణవ్ రెడ్డి, రాదేష్, అక్షర, దీవిక్ష, చరిత్ర తదితరులు బహుమతులు పొందారు. తల్లిదండ్రులు తమ పిల్లలను యశోదమ్మలా ప్రేమతో, క్రమశిక్షణతో పెంచాలని వక్తలు సూచించారు. ఆధ్యాత్మికత, పోషకాహారం, ధర్మబోధ గురించి చక్కటి సందేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, బాలగోకుల సభ్యులు, న్యాయనిర్ణేతలు, కళాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లాలో జాగృతి విస్తరణకు కృషి చేస్తా

### –రామిడి వెంకట్ రెడ్డి



**మేడ్చల్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన రామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, కవితక్క నాయకత్వంలో పాత కొత్త నాయకులను కలుపుకొని జిల్లాలో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు. "ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని కవితక్క సూచించారు. నా పైన నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష పదవి అప్పగించినందుకు ఆమెకు ధన్యవాదాలు" అని పేర్కొన్నారు.

## విద్యార్థులకు ఉచిత స్పోర్ట్స్ యూనిఫామ్స్ పంపిణీ



**కరీంనగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
స్థానిక పిఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల దన్నర్వాడి విద్యార్థులకు గౌతమ్ జైన్ తన నానమ్మ కమలాబాయి సక్లేచా జ్ఞాపకార్థంగా సుమారు 350 మందికి ఉచిత స్పోర్ట్స్ యూనిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా అరవ తరగతి విద్యార్థి గణేష్, కలెక్టర్ పమెల పేరును చాక్ పీస్ పై చెక్కి ఆకట్టుకున్నాడు. పెరేడ్ గ్రౌండ్ సైన్స్ స్టాల్ లో విజేందర్, పవన్ తదితరులు ప్రతిభను చాటారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి. ప్రమోద, ఉపాధ్యాయులు శ్రీలత, వసుంధర, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని గౌతమ్ జైన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రావణమాస వనభోజనాలకు గణేష్ నగర్ ఆర్యవైశ్య సంఘం ఆహ్వానం

**కరీంనగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గణేష్ నగర్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం మరియు మహిళా విభాగం ఆధ్వర్యంలో నేడు ఉదయం 10:31 గంటలకు మాతా మాణికేశ్వరి దేవాలయ ప్రాంగణంలో శ్రావణమాస వనభోజన మహోత్సవం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో సంతోష్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, మురుగన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించనున్నారు. ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలు



**కరీంనగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శ్రీకృష్ణుని విగ్రహానికి పూజలు నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణ, రాధా గోపికల వేషధారణలో ఉట్టి కొట్టి సందడి చేశారు. గోవర్ధన నాటిక, సాంస్కృతిక ప్రదర్శనలు, జై శ్రీకృష్ణ నినాదాలతో ప్రాంగణం మారుమ్రోగింది.
ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇన్కమ్ టాక్స్ ఇన్స్పెక్టర్ గా ఎంపిక సందర్భంగా సేవా కార్యక్రమం



**కరీంనగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బూక్య బన్నాజీ శారద దంపతుల కుమార్తె చి. ప్రజ్ఞశ్రీ ఇన్కమ్ టాక్స్ ఇన్స్పెక్టరుగా ఎంపికైన సందర్భంగా అంధుల పాఠశాల విద్యార్థులకు పండ్లు, ఆలౌట్స్, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. వక్తలు ప్రజ్ఞశ్రీ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భాస్కర్, గిరిధర్ రావు, శంకర్, రాములు, మోహన్ బాబు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వాజ్‌పేయి బాటలో మోదీ కరీంనగర్‌లో బండి సంజయ్ నివాళి



**కరీంనగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రజాస్వామ్యాన్ని పటిష్టంగా నిలబెట్టిన మహానాయకుడు వాజ్‌పేయి. గ్రామీణ సడక్ యోజన, స్వర్ణ చతుర్భుజీ, ప్రోక్రాన్ అణు పరీక్షలు వంటి చారిత్రక నిర్ణయాలతో దేశాన్ని గౌరవప్రదంగా నిలబెట్టారు. ఆయన బాటలో నడుస్తూ భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దుతున్న నేత ప్రధాని మోదీ" అని పేర్కొన్నారు. "వాజ్‌పేయి మాదిరిగానే మోదీ కూడా దేశ ప్రయోజనాల కోసం ధైర్యంగా ముందుకు సాగుతున్నారు. కార్గిల్ పోరాటం, సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్ ఇవన్నీ దేశ శక్తిని ప్రపంచానికి చాటిన ఘట్టాలు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ఎఫ్‌సిఎల్‌పై ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఆగ్రహం



**గోదావరిఖని, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రామగుండం ఎరువుల కర్మాగారంలో జరుగుతున్న అక్రమాలపై సీబీఐకి ఫిర్యాదు చేస్తానని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హెచ్చరించారు.
అమోనియా ప్లాంట్‌లో సాంకేతిక లోపాలు, నాసిరకం పైపుల వల్ల లీకేజ్ జరుగుతోందని, ప్రజలు అణుబాంబుల క్రింద బ్రతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరత తెలంగాణ రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని, 50 శాతం యూరియా కేటాయించాల్సిందే అని డిమాండ్ చేశారు. రసాయనాల శాఖ మంత్రిని కలిసి సమస్యలు వివరించనున్నట్లు తెలిపారు. ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 21 న ఎస్సీఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ మహా గర్జన...

**-ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయుల రిజర్వేషన్ ఫలాలను జిఓ 2 ద్వారా లాక్కుంటున్న ప్రభుత్వాలు**

**-ఎస్సీ/ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి...**




**హైదరాబాద్, ఆగస్టు 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో సామ్రాట్ కాంప్లెక్స్ శాంతి చక్ర హాల్ లో ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు.సెప్టెంబర్ 21 న ఎస్సీఎస్టీ ఉద్యోగ ఉపాద్యాయ మహా గర్జన ఉంటుందని తెలిపారు. జాక్ సమావేశంలో ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ (టిజి టిటిఎఫ్), రామచందర్ (తెగ), ఎన్.యాదగిరి (బిటిఎఫ్), కొంగల వెంకట్, (ఎస్సీ, ఎస్టీ యూఎస్), చైతన్య కల్వదర్శి (బిటిఎఫ్) బి.గోవింద్ నాయక్ (టిజియుస్), ఎస్.హరి కిషన్ (టిటిఏ), డాక్టర్ బాబూరావు (ఎస్సీ, ఎస్టీ డాక్టర్ అసోసియేషన్), మేడీ రమేష్ (ఎస్సీ, ఎస్టీ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్), తులసీదాస్ గైక్వాడ్ (ఎస్సీ,ఎస్టీ సెక్రెట్రియేట్ యూనియన్), డా.నరసింహ (ఆయుష్), బబిత కుమారి పీటీఏ), తులసి రామ్ రాథోడ్ (టిబేస్), డాక్టర్ తిరుపతి రావు (పబ్లిక్ అండ్ హెల్త్ ఎస్సీ ఎస్టీ యూనియన్), అనసూయ (ఎస్సీ ఎస్టీ హెల్త్ అండ్ స్టాఫ్ అసోసియేషన్), రోహిత్ (హార్టికల్చర్ డిపార్ట్మెంట్), మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పదోన్నతులలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయుల పదోన్నతుల్లో ఎడెక్వేసీ లెక్కింపులో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజు సుమారు అన్ని డిపార్ట్మెంట్ నుండి 20 ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు భాగస్వామ్యం అయ్యి ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి బలమైన జాక్ ఏర్పాటు అయినందుకు సంతోషించారు. వాస్తవానికి జనరల్ రోస్టర్ లో వెళ్లిపోయిన ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఖ్యను ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్ కింద లెక్కించ కూడదు.కానీ రిజర్వేషన్ రోస్టర్ కింద లెక్కించి కళ్ళ ముందు ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ ఫలాలను రెండు దశాబ్దాలు గా అందకుండా ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని ఆరోపించారు. జిఓ 2 ద్వారా జనరల్ రోస్టర్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులను రిజర్వేషన్ రోస్టర్ లో లెక్కించి రెండు దశబ్దాలుగా వందల మందికి పదోన్నతులు రాకుండా ప్రభుత్వాలు మోసం చేస్తు వస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల పట్ల చట్టశుద్ధి ఉంటే జనరల్ రోస్టర్ ఉన్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులను ఎడెక్వేసీ కింద లెక్కించకూడదని, రిజర్వేషన్ రోస్టర్ లోనే ఎడక్వసీని చూసి ఎవరి వాటా వారికి ఇవ్వాలని అన్నారు.ఎస్సీ, ఎస్టీ పదోన్నతులలో కన్సిక్వెన్షియల్ సీనియారిటీ ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ చట్టాలకు ఆర్టికల్ 14,15,16 ఇంద్ర సహాని కేస్ తో ముడిపెట్టి ఏజెన్సీ గిరిజన హక్కులు లాక్కోవద్దని అన్నారు. ఏజెన్సీ చట్టాలకు లోబడి ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దామోదర్, అజ్మీరా వీరు నాయక్, రవీందర్, కృష్ణ మహారాజ్, ప్రేమకుమార్, రవీందర్, సందీప్, కృష్ణ నాయక్, చౌహాన్, పవార్, రవికుమార్ చౌహాన్, సిన్మా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కొరవి కృష్ణస్వామికి టీఎంపీఎస్ ఘన నివాళి



**హుస్నాబాద్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సికింద్రాబాద్‌లోని కొరవి కృష్ణస్వామి విగ్రహం వద్ద టీఎంపీఎస్ రాష్ట్ర నాయకత్వం నివాళులర్పించింది. జాతిపిత ముదిరాజ్ నేత కొరవి కృష్ణస్వామి సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సుంకర బోయిన మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కాషాబోన శేఖర్, ప్రధాన కార్యదర్శులు రంజిత్ కుమార్, జోగిని రవి, ఉపాధ్యక్షుడు దేవరాజు, కార్యదర్శి శ్రీనివాస్, సోషల్ మీడియా ఇన్‌చార్జులు శ్రీనివాస్, స్వామి, ఇతర నాయకులు పాల్గొన్నారు. డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్, ఎమ్మెల్యే గణేష్, కార్పొరేటర్ శ్యామల హేమ, సేవా సమితి అధ్యక్షులు పిట్ల నాగేష్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చొప్పరి శంకర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ తదితరులు హాజరయ్యారు.

## కృష్ణాష్టమి సందర్భంగా వాసవి క్లబ్ గోపూజ



**కరీంనగర్, ఆగస్టు 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వి107ఏ శాతవాహన క్లబ్, ఐఎన్పి ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం 12 గంటలకు గిద్దె పెరుమాళ్ల గోశాలలో గోమాతకు గోపూజ నిర్వహించారు. శ్రీకృష్ణునికి ఇష్టమైన అటుకులు, బెల్లం, పండ్లు సమర్పించారు. కృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులు గోపిక, శ్రీకృష్ణ వేషధారణలో పాల్గొని ఉత్సాహంగా సందడి చేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన క్లబ్ సభ్యులు పీఎస్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు.

## మల్కాపూర్ లోతట్టు ప్రాంతాల్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పర్యటన

**-ప్రజల సమస్యలపై అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే**



**రామగుండం, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తీవ్ర వర్షాలతో ప్రభావితమైన మల్కాపూర్ శివారు, లోతట్టు ప్రాంతాల్లో ఈరోజు ఉదయం 9 గంటల నుంచి ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు అధికారులతో కలిసి పర్యటించారు. ప్రధాన మురికికాలువలు, కల్వర్టులు, బ్రిడ్జిల వద్ద పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. “నేను ఉన్నాను, ధైర్యంగా ఉండండి” అంటూ ప్రజలకు భరోసా ఇచ్చిన ఆయన, సమస్యలు వచ్చిన వెంటనే స్పందించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గత బీఆర్ఎస్ పాలనలో వర్షాకాలంలో ప్రమాద పరిస్థితులు నెలకొనేవని గుర్తుచేసిన ఆయన, ప్రస్తుతం డ్రైనేజీ నిర్మాణాలతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉన్నాయని తెలిపారు. ప్రతి కాలనీలో ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. “రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఎవరూ ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ సర్కారు ప్రజలకు నిరంతరం అండగా ఉంటుంది” అని ధీమా వ్యక్తం చేశారు.

## మాజీ ప్రధాని వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా ఈటల నివాళులు

**హుజురాబాద్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ**



**కరీంనగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కమలాపూర్‌లోని తన నివాసంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన సేవలు, దేశాభివృద్ధికి చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అటు హుజురాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో కూడా ఈటల పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో ప్రజలతో కలిసి పూజలు నిర్వహించారు. స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను జరిపారు.

## బీ వెళ్ళెంల ప్రాజెక్టు కాలువలు అసంపూర్తిగా వదిలేయడం సిగ్గుచేటు

**వెంటనే పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్**



**నల్లగొండ, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బీ వెళ్ళెంల ప్రాజెక్టు కింద తవ్విన కాలువలు అసంపూర్తిగా వదిలేయడం సిగ్గుచేటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. నల్లగొండ మండలం అప్పాజీపేట గ్రామంలో శనివారం ఆయన కాలువలను పరిశీలించారు. “గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా ప్రాజెక్టులను వదిలేసింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా గాలి మోటార్‌లో తిరుగుతోంది” అని విమర్శించిన ఆయన, ప్రాజెక్టు కేవలం పర్యాటక కేంద్రంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువలు పూర్తిచేయడంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసమర్థత స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించారు. పిల్ల కాలువలు రోడ్ల వెంట తవ్వి మధ్యలో వదిలేయడం వల్ల సాగర్ నీళ్లు సముద్రంలో కలుస్తున్నాయని, నల్లగొండ రైతులకు నీరు అందడం లేదని పాలడుగు నాగార్జున పేర్కొన్నారు. “కలెక్టర్ కార్యాలయంలో కూర్చొని సమీక్షలు చేస్తే కాదు, గ్రామాల్లోకి వచ్చి రైతులతో మాట్లాడితే పరిస్థితి అర్థమవుతుంది” అని అన్నారు. రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, వెంటనే కాలువలు పూర్తి చేయకపోతే రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, కొండ వెంకన్న, బొల్లు రవీందర్, మచ్చా యాదయ్య, పందుల బిక్షం, దొడ్లపాటి ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు కాంతుల్లో పెద్దపల్లి

**44 లక్షలతో లైటింగ్ ప్రారంభం**



**పెద్దపల్లి, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కునారం రోడ్, కమాన్ రోడ్డు వద్ద 44 లక్షల టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నిధులతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్స్, ఎల్‌ఈడి స్ట్రిప్ లైట్స్ ను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. పట్టణం వెలుగు కాంతులతో మెరిసిపోతున్నదని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీకృష్ణ సూక్తులు సమాజానికి మార్గదర్శకం

**-ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**రామగుండం, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎన్టీపీసీ పట్టణంలోని కృష్ణా నగర్‌లోని మాతృ మందిరం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “శ్రీకృష్ణుని సూక్తులు సమాజానికి దిక్సూచి. భగవద్గీతను చదివి పాటిస్తే సమాజం సద్గతికి దారి తీస్తుంది. మాతృ మందిరం భావి భారత పౌరులను క్రమశిక్షణతో కూడిన విద్యతో తీర్చిదిద్దుతోంది” అని ప్రశంసించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఆయన సతీమణి మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, “మాతృ మందిరం అంటేనే క్రమశిక్షణకు ప్రతీక. భగవద్గీతను నేర్పిస్తూ సమాజానికి రత్నాల్లాంటి విద్యార్థులను అందిస్తోంది” అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో పాటలు, నృత్యాలతో సందడి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్, పాఠశాల వ్యవస్థాపకురాలు ఉషారాణి, ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో శ్రీకృష్ణ జన్మాష్టమి, పరిషత్ స్థాపన దినోత్సవం ఘనంగా

**విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వేడుకలు**



**గోదావరిఖని, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నగర పరిషత్ కార్యాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు మరియు 61వ స్థాపన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు అంకితంగా పనిచేస్తున్న పరిషత్, ఈ సందర్భంగా భక్తి, సేవా భావనలతో కూడిన కార్యక్రమాలను నిర్వహించింది. ఈ వేడుకల్లో నగర కార్యదర్శి మునిగాలా సంపత్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. హిందూ సమాజం ఐక్యత, గోరక్షణ, ధార్మిక చైతన్యం వంటి అంశాలపై ప్రసంగాలు నిర్వహించారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను ఘనతతో జరిపారు.

## బొల్లారంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ దుకాణాలు ప్రారంభం

**వ్యాపార అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ పిలుపు**



**వేములవాడ, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇందిరా మహిళా శక్తి పథకం కింద వేములవాడ రూరల్ మండలం బొల్లారంలో శ్రీ శివరామ గ్రామ సమైక్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువులు & విత్తనాల దుకాణాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “మహిళలు వ్యాపార అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా రాణించాలి” అని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా మహిళా సంఘాలకు క్యాంటీన్లు, డైరీ యూనిట్‌లు, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్‌లు వంటి స్వయం ఉపాధి యూనిట్‌లు ఇప్పటికే అందజేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 23 ఎరువుల దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. “రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం” అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఔషధగిరికి అడుగు అడుగుల దండాలతో బయలుదేరిన తిరుమలయ్య భక్తులు

శ్రావణ మాసం ముగింపు శనివారంలో వనపర్తి పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం





**వనపర్తి ఆగస్టు 16( నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్):** వనపర్తి సమీపంలోని తిరుమలయ్య గుట్ట మరోసారి భక్తుల సందడితో కళకళలాడింది. పురాతన వైష్ణవ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన ఈ గుట్టపై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో ప్రత్యేకంగా వెలుగొందుతుంది. విష్ణువు స్వరూపుడైన స్వామివారి దర్శనం శ్రావణ శనివారాల్లో చేస్తే ఆయురారోగ్య సౌఖ్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. అందుకే ఉదయం తొలిగంటల నుంచే అడుగుల అడుగుల దండాలతో భక్తులు గుట్టపైకి చేరుకున్నారు. ఈరోజు శ్రావణ మాసపు చివరి శనివారం కావడంతో భక్తుల రద్దీ మరింత ఎక్కువైంది. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించి, హారతులు ఇచ్చారు. "గోవింద గోవింద" నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగిపోగా, మంత్రోచ్చారణలు, గంటల మోగింపుతో చుట్టుపక్కల వాతావరణం ఆధ్యాత్మిక మయమైంది. తిరుమలయ్య గుట్టకు చారిత్రక ప్రత్యేకత కూడా ఉంది. స్థానికుల వర్ణన ప్రకారం ఈ గుట్టలో ఒకప్పుడు అరుదైన ఔషధ మొక్కలు విరివిగా పెరిగేవని, సంజీవని వంటి దివ్య మూలికలు కూడా ఇక్కడ లభించేవని నమ్మకం ఉంది. అందుకే ఈ గుట్టను "ఔషధగిరి" అని పిలుస్తారు. ఇప్పటికీ ఇక్కడ కనిపించే అరుదైన వృక్షజాలాన్ని స్థానికులు పవిత్రంగా భావిస్తున్నారు. వనపర్తి పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. కొందరు గుట్టపైకి కాలినడకన చేరుకుని స్వామివారి దర్శనం చేసుకున్నారు. గుట్ట చుట్టూ వందలాది కుటుంబాలు పిక్నిక్ వాతావరణంలో గడిపి భక్తిశ్రద్ధతో పూజలు చేశారు. తరతరాలుగా భక్తి జ్వాలను రగిలిస్తున్న తిరుమలయ్య గుట్ట, ఈరోజు శ్రావణ మాసం చివరి శనివారం సందర్భంగా మరొకసారి ఆధ్యాత్మిక క్షేత్రంగా వెలుగొందింది.

# తెలంగాణకు భారీ వర్షసూచన

-వర్షలతో పొంగిపొర్లుతున్న వాగులు వంకలు
-ఆదిలాబాద్ జిల్లాలో దంచికొడుతున్న వానలు
-సింగూరు గేట్లు ఎత్తడంతో మూసుకున్న వనదుర్గామాత ఆలయం



**హైదరాబాద్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు జిల్లాలకు భారత వాతావరణ విభాగం ఐఎండీ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణలో భారీవర్షాలు కురుస్తున్నాయి. వారం రోజులుగా కురిసిన వర్షాలకు వాగులు.. వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో ఉద్యోగస్తులు వర్క్ ఫ్రం హోం చేస్తున్నారు. అవపరమైతే తప్ప జనాలను బయటకు రావద్దని హెచ్చరిస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు ఐఎండీ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. మరో పదకొండు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. మిగతా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసి.. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో 3రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇదిలావుంటే ఆదిలాబాద్ జిల్లాలో కుండపోతగా వర్షం కురుస్తున్నది. జిల్లాలోని పలు జిల్లాల్లో శనివారం తెల్లవారుజాము నుంచి ఎడతెరపిలేకుండా వాన పడుతున్నది. దీంతో వాగులు ఉధృతంగా ప్రవహిస్తు న్నాయి. సిరికొండ మండలం లో చికమాగన్ వాగు ఉప్పొంగింది. దీంతో పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. నార్నూర్, గాదిగూడ మండలాల్లో లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలలో వర్షపునీరు చేరి జలమయమయ్యాయి. గాదిగూడ మండలంలోని ఖడ్కి, లోకారికే, అర్జుని, దాబా, మేడిగూడ, చిత్తగూడ, నార్నూర్‌లోని బాబేఝరి ప్రధాన రహదారులపై లో లేవల్ కల్వర్టులపై వరద నీరు ప్రవహించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ వర్షానికి ఉమ్మడి మండలంలోని జనం ఇండ్లకే పరిమితమయ్యారు. అత్యవసర సమయంలోనే బయటికి రావాలని, సమస్యలుంటే నేరుగా సంబంధిత శాఖ లేదా డయల్ 100కి సమాచారం అందించాలని నార్నూర్ సీఐ పేందూర్ ప్రభాకర్ తెలిపారు. ఉట్నూరు మండలం దంతనపల్లి వద్ద రోడ్డుపై చెట్లు- కూలిపడిపోయింది. దీంతో ఉట్నూరు నుంచి జన్నారం వైపు రాకపోకలు నిలిచిపోయాయి. ఇదిలా ఉండగా మెదక్ జిల్లాలో సింగూరు ప్రాజెక్ట్ కు భారీగా వరద చేరడంతో గేట్లు- ఎత్తారు. వరద తాకిడితో ఏడుపాయల వనదుర్గా అమ్మవారి దేవాలయాన్ని మూసేశారు.

మెదక్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గా మాత ఆలయాన్ని పూజారులు, అధికారులు మూసివేశారు. సింగూరు ప్రాజెక్టు గేట్లు- ఎత్తడంతో అమ్మవారి ఆలయం వద్ద మంజీరా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద ఉధృతి తగ్గిన తర్వాత ఆలయాన్ని తెరుస్తామని అధికారులు తెలిపారు. అప్పటి వరకూ రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజలు కొనసాగుతాయని వెల్లడించారు. ఏటా భారీ వరద పో-టె-త్తడంతో అమ్మవారి ఆలయాన్ని ఇలా మూసివేస్తారు.

# నిర్లక్ష్యంగా కాక్‌పిట్ డోర్ తెరచిపెట్టిన పైలట్.

## తర్వాత ఏమైందంటే..!

**హైదరాబాద్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** విధుల్లో ఓ పైలట్ నిర్లక్ష్యం ప్రదర్శించాడు. విమానం రన్నింగ్‌లో ఉండగా కాక్‌పిట్ డోర్ తెరిచే ఉంచాడు. దీన్ని విమానయాన సంస్థ తీవ్రంగా పరిగణించింది. పైలట్ ఉగ్రవాద నిరోధక నిబంధనలను ఉల్లంఘించాడని అతడిపై సస్పెన్షన్ వేటువేసింది. లండన్ నుంచి అమెరికా వెళ్తున్న బ్రిటిష్ ఎయిర్‌వేస్ విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది.బ్రిటిష్ ఎయిర్‌వేస్‌కు చెందిన విమానం లండన్ నుంచి న్యూయార్క్‌కు బయలుదేరింది. పైలట్ కుటుంబ సభ్యులు, బంధువులు కూడా ఆ విమానంలోనే





ప్రయాణిస్తున్నారు. దాంతో విమానాన్ని ఆపరేట్ చేసే విధానాన్ని కుటుంబసభ్యులు చూసేందుకు వీలుగా పైలట్ కాక్‌పిట్ డోర్‌ను చాలాసేపు తెరిచే ఉంచాడు. దీనిపై తొలుత ఆశ్చర్యపోయిన ప్రయాణికులు, సిబ్బంది తర్వాత తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అమెరికాలో విమానం ల్యాండ్ కాగానే ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దాన్ని తీవ్రంగా పరిగణించిన అధికారులు అతడిపై చర్యలు తీసుకున్నారు. న్యూయార్క్ నుంచి తిరిగి లండన్ రావాల్సిన విమానాన్ని రద్దు చేశారు. ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. ఈ భద్రతా ఉల్లంఘనకు సంబంధించి సివిల్ ఏవియేషన్ అథారిటీ కూడా అత్యవసర దర్యాప్తు చేపట్టింది.

# ప్రభుత్వ దవాఖానల్లో సమస్యలపై సిపిఐ ఆగ్రహం

తక్షణ చర్యలు తీసుకోకుంటే డిఎంహెచ్ఓ ముట్టడిస్తామని హెచ్చరిక




**నాగర్‌కర్నూల్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణ చారి భవన్‌లో జరిగిన సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ప్రభుత్వ దవాఖానల్లో నెలకొన్న సమస్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం. బాల నరసింహ మాట్లాడుతూ, "ఎడతెరిపిలేని వర్షాల వల్ల కాలనీలు, పట్టణాలు కలుషితమై ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. కానీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పడకలు, మందులు, పరీక్షల సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు" అని అన్నారు. జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటై నాలుగు సంవత్సరాలు గడిచినా, సరైన వైద్యం అందకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. "ప్రతి పీహెచ్సీ కేంద్రంలో కనీసం ఒక ఎంబీబీఎస్ డాక్టర్‌ను నియమించాలి. లేకపోతే డిఎంహెచ్ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తాం" అని హెచ్చరించారు. అదే సమావేశంలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాకు ఒక లక్ష నష్టపరిహారం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు హెచ్. ఆనంద్, కేశవులు గౌడ్, జిల్లా నాయకులు పెబ్బేటి విజయుడు, కోళ్ల యేసయ్య, బోల్లెద్దుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా పుష్పాంజలి



**హైదరాబాద్ ,ఆగస్టు16 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** భారతరత్న అవార్డు గ్రహీత, భారతదేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి దేశం యావత్తూ ఇవాళ అంజలి ఘటిస్తోంది. హైదరాబాదులోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా వాజ్ పేయి చిత్రపటానికి బిజెపి రాష్ట్ర Disciplinary committee member బోసుపల్లి ప్రతాప్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధిపట్ల వాజ్‌పేయికి ఉన్న అంకితభాగం, సేవా స్ఫూర్తిని కొనియాడారు. ఆయన సేవలను స్మరించుకున్నారు. 'అటల్ జీని తన పుణ్య తిథి సందర్భంగా గుర్తుచేసుకుంటున్నాను. భారతదేశ సర్వతోముఖాభివృద్ధికి ఆయన అంకితభావం, సేవా స్ఫూర్తి.. భారతదేశాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరినీ ప్రేరేపిస్తూనే ఉన్నాయి' అంటూ తెలిపారు.

# దున్నపోతుల గండి ప్రాజెక్టు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

అకాల వర్షాల వల్ల నీటిలో మునిగిన ప్రాంతాలను పరిశీలించి అధికారులకు సూచనలు





**అడవిదేవులపల్లి, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అడవిదేవులపల్లి మండలంలో నిర్మాణంలో ఉన్న దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఈరోజు సందర్శించారు. ప్రాజెక్టు పరిసరాలను పరిశీలించిన ఆయన, ఇటీవల అకాల వర్షాల కారణంగా నీటిలో మునిగిపోయిన ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే, "ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలి. నీటిని తక్షణమే తొలగించి నిర్మాణాన్ని నిరవధికంగా కొనసాగించాలి" అని సూచించారు. ప్రాజెక్టు పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బీఎల్‌ఆర్ బ్రదర్స్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రాజెక్టు భూ సేకరణ, నిర్మాణ వివరాలు నల్గొండ జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో ప్రస్తావించబడ్డాయి.